ఉంది అని నిశ్చింతగా ఉంటారు. ఇటువంటి శ్రేష్టాత్మ యొక్క శ్రేష్ట ప్రాలబ్ధం వర్తమానంలో మరియు భవిష్యత్తులో కూడా నిశ్చితం అయిపోయింది. ఎవరూ దీనిని మార్చలేరు. ఎవరూ ఎవరి సీటుని తీసుకోలేరు. నిశ్చితం అయిపోయింది. నిశ్చింతగా ఉండండి, నిశ్చితం అయిపోయింది. వీరినే అంటారు బాబా సమానంగా ఫాలో ఫాదర్ చేసేవారు అని. అర్థమయ్యిందా?

డబల్ విదేశీ పిల్లలపై విశేష స్నేహం ఉంది. పైపైకి కాదు. మనస్సు యొక్క స్నేహం ఉంది. బాప్‌దాదా వినిపించారు కదా! ఒక పాత పాట ఉంది. చాలా ఎత్తైన గోడలు అని. సముద్రాన్ని దాటుతూ, ధర్మం, దేశం, భాష, ఎత్తైన గోడలన్నీ దాటి బాబా వారిగా అయ్యారు. అందువలన బాబాకి ప్రియమైనవారు. భారతవాసీయులు దేవతలకు పూజారులు. వారు ఎత్తైన గోడలు దాటలేదు. కానీ డబల్ విదేశీయులైన మీరు ఎత్తైన గోడలు ఎంత సహజంగా దాటారు. అందువలన బాప్‌దాదా మనస్సుతో పిల్లల యొక్క ఈ విశేషతను పాడుతున్నారు. అర్థమయ్యిందా? కేవలం సంతోష పరచటానికి చెప్పటం లేదు. కొంతమంది పిల్లలు చాలా రమణీయంగా అంటున్నారు. బాప్‌దాదా అందరినీ సంతోషపెడుతున్నారు అని. కానీ అర్థంతో సంతోషపెడుతున్నారు. మిమ్మల్ని మీరు అడగండి. బాప్‌దాదా అలా చెప్తున్నారా లేక నిజమా అని. ఎత్తైన గోడలు దాటుకు వచ్చారు కదా? ఎంత శ్రమతో టికెట్ తీసుకుంటారు? ఇక్కడ నుండి వెళ్ళగానే డబ్బులు ప్రోగుచేసుకుంటారు. బాప్‌దాదా పిల్లల యొక్క స్నేహం చూసినప్పుడు స్నేహంతో రావటానికి ఎన్ని సాధనాలతో ఏ పద్ధతిలో చేరుకుంటున్నారు అని. బాప్‌దాదా స్నేహీ ఆత్మల యొక్క స్నేహసాధనాలు చూసి సంలగ్నత చూసి సంతోషిస్తున్నారు. దూరంలో వారిని అడగండి ఎలా వస్తున్నారు అని. శ్రమ చేసినా కానీ చేరుకుంటున్నారు కదా!

సదా కంబైండ్ స్వరూపంలో స్థితులయ్యేవారికి, సదా బాబా సమానంగా అవ్యక్తభావంలో స్థితులయ్యేవారికి, సదా సిద్ధి స్వరూపం యొక్క అనుభవం చేసుకునేవారికి, తమ సమర్థస్వరూపం ద్వారా సాక్షాత్కారం చేయించేవారికి, సదా నిశ్చింతగా సదా నిశ్చిత విజయీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణజన్మ - అవతరితజన్మ......24-2-84

అవ్యక్తవతననివాసి బాప్‌దాదా తన యొక్క అవతరిత పిల్లలతో మాట్లాడుతున్నారు -

బాప్‌దాదా ధ్వనిలోకి ఎందుకు వస్తున్నారంటే అందరినీ ధ్వనికి అతీతమైన స్థితికి తీసుకువెళ్ళటందుకు. వ్యక్తదేశంలోకి వ్యక్తశరీరంలోకి ఎందుకు ప్రవేశిస్తున్నారంటే అవ్యక్తంగా తయారుచేయటానికి. సదా మిమ్మల్ని మీరు అవ్యక్తస్థితి కలిగిన సూక్ష్మఫరిస్తాగా భావించి వ్యక్తదేహంలో అవతరిస్తున్నారా? అందరూ అవతరించే అవతారాలు. ఈ స్మృతితో ప్రతి కర్మ చేస్తూ, కర్మబంధనాల నుండి ముక్తి కర్మాతీత అవతారాలు. అవతారం అంటే పై నుండి శ్రేష్టకర్మ చేసేటందుకు క్రిందికి వస్తారు. మీరందరూ కూడా ఉన్నతమైన పై స్థితి నుండి క్రిందికి అంటే దేహాన్ని ఆధారంగా తీసుకుని సేవ కోసం కర్మ చేసేటందుకు పాతదేహంలోకి, పాత ప్రపంచంలోకి వస్తున్నారు. కానీ స్థితి ఉన్నతంగానే ఉంటుంది అందువలనే అవతారాలు. అవతారం సదా పరమాత్మ సందేశాన్ని

Created by Universal Document Converter

తీసుకువస్తుంది. సంగమయుగీ శ్రేష్ఠాత్మలైన మీరందరూ కూడా పరమాత్మ సందేశం ఇచ్చేటందుకు, పరమాత్మ కలయిక చేయించేటందుకు అవతరించారు. ఈ దేహం ఇప్పుడు మీ దేహం కాదు. దేహాన్ని కూడా బాబాకి ఇచ్చేసారు. అన్నీ నీవే అని అన్నారంటే నాది అనేది ఏమీ లేదు. ఈ దేహాన్ని సేవ కోసం బాబా అద్దెకు ఇచ్చారు. అద్దెకు లభించిన వస్తువుపై నాది అనే అధికారం ఉండదు. ఎప్పుడైతే దేహమే నాది కాదు అనుకున్నప్పుడు దేహాభిమానం ఎలా వస్తుంది! ఆత్మ కూడా బాబాదిగా అయిపోయింది. దేహం కూడా బాబాదిగా అయిపోయింది ఇక నేను మరియు నాది అనే అల్పస్థితి ఎక్కడి నుండి వచ్చింది! కేవలం బేహద్‌నాది అనేదే ఉంది. నేను బాబా వాడిని, బాబా ఎలా ఉంటారో అలా నేను మాస్టర్‌ని ఇది బేహద్ నాది అనే భావన. హద్దు యొక్క నాది అనే భావన విఘ్నాలను తీసుకువస్తుంది కానీ బేహద్ నాది అనేది నిర్విఘ్నంగా, విఘ్నవినాశకులుగా తయారుచేస్తుంది. అలాగే హద్దు యొక్క నాది-నాది అనేది చక్రంలోతకి తీసుకువస్తుంది మరియు బేహద్ నాది అనేది అనేక జన్మల యొక్క చక్రాల నుండి విడిపిస్తుంది.

బేహద్ నాది అంటే నా బాబా అంటే హద్దు తొలగిపోయింది కదా! అవతారంగా అయ్యి దేహాన్ని ఆధారంగా తీసుకుని కర్మలోకి రండి. బాబా అద్దెకు అంటే తాకట్టుగా సేవ కొరకు ఇచ్చారు. ఇక ఏ ఇతర వ్యర్ధ కార్యాలలో ఉపయోగించకూడదు. లేకపోతే కనుక తాకట్టులో కల్తీ యొక్క ఖాతా తయారైపోతుంది. అవతారాలు వ్యర్ధఖాతాను తయారుచేసుకోరు. వస్తారు, సందేశం ఇస్తారు, వెళ్ళిపోతారు. మీరందరూ కూడా సేవార్ధం, సందేశం ఇచ్చేటందుకు బ్రాహ్మణజన్మలోకి వచ్చారు. బ్రాహ్మణజన్మ అంటే అవతరిత జన్మ. సాధారణజన్మ కాదు. సదా మిమ్మల్ని మీరు అవతరించిన విశ్వకళ్యాణకారి, సదా సేవాధారి, అవతరిత శ్రేష్ఠాత్మను అనే నిశ్చయం మరియు నషాలో ఉండండి. కొద్ది సమయం కోసం వచ్చారు మరియు మరలా వెళ్ళిపోవాలి కూడా! ఇప్పుడు వెళ్ళిపోవాలి అనేది స్మృతి ఉంటుంది కానీ నేను అవతారాన్ని, వచ్చాను, ఇప్పుడు వెళ్ళిపోవాలి అనే ఈ స్మృతి ఉపరామ్‌గా (అతీతంగా) మరియు అపరమపారమైన ప్రాప్తిని అనుభూతి చేయిస్తుంది. ఒకవైపు ఉపరామ్ మరియు రెండవవైపు అపరమపారమైన ప్రాప్తి. రెండు అనుభవాలు వెనువెంట ఉంటాయి. ఈవిధమైన అనుభవీ మూర్తులు కదా! మంచిది.

ఇప్పుడు విన్నవాటిని స్వరూపంలోకి తీసుకురావాలి. వినటం అంటే తయారవ్వటం. ఈరోజు విశేషంగా సమానమైనవారితో కలుసుకునేటందుకు వచ్చాను. సత్యశిక్షకుడు నిమిత్త శిక్షకులను కలుసుకునేటందుకు వచ్చారు. సేవా సహయోగులను కలుసుకునేటందుకు వచ్చారు. మంచిది.

సదా బేహద్ నాది అనే స్మృతిస్వరూపులకు, సదా బేహద్‌గా నా బాబా అనే సమర్ధ స్వరూపంలో స్థితులయ్యే వారికి, సదా ఉన్నతస్థితిలో స్థితులై దేహాన్ని ఆధారంగా తీసుకుని అవతరించే అవతారాలైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter